అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శనివారం 21, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :271 | పేజీలు :04

ప్రాధాన్య రంగాలకు అధిక రుణాలు అందించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

02

అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా

05

8 కీలక బిల్లులకు ఆమోద ముద్ర

ఏది ముందు?

పంచాయతీనా.. ప్రాదేశికమా ?

సర్పంచ్ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ?

02

- త్వరలోనే ప్రభుత్వం నుంచి ప్రకటన !
- పార్టీ గుర్తుతో పోటీచేస్తే మెరుగైన ఫలితాలుంటాయని లెక్కలు
- స్థానిక ఎన్నికల్లో నిబంధనలు యధాతథం
- ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు పోటీకి అనర్హులే..
- ఐదేండ్లకు ఒకసారి మారనున్న రిజర్వేషన్లు
- రిజర్వేషన్ల మార్పుతో ఆశావహుల్లో ఆందోళన

తెలంగాణలో త్వరలోనే మరో ఎన్నికల నగరా మోగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సర్కార్ సిద్ధమవుతోంది. అయితే.. ముందు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలా..? ప్రాదేశిక ఎన్నికలు నిర్వహించాలా ..? అన్న కోణంలో ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తే అనుకూలంగా ఉంటుందని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ గుర్తుతో నిర్వహించే ఎన్నికలు కాబట్టి మెరుగైన ఫలితాలు ఉంటాయనే అంచనాతో ఉన్నట్లు సమాచారం. ఈనేపథ్యంలో సర్కార్ నుంచి త్వరలోనే ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇద్దరు పిల్లల నిబంధనపైనా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను యధాతథంగా కొనసాగించాలని డిసైడ్ అయింది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను తెలంగాణ కేబినెట్ తిరస్కరించిన సంగతి తెలిసిందే.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ఆసియాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్లలో రెండవదైన వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం నియామకం అధికార పార్టీలో ఉత్కంఠ రేపుతోంది. తాజాగా ఈ మార్కెట్ పాలకవర్గం నియామకంపై కసరత్తు జరుగుతుండటంతో ఆశావాహులు చైర్ పర్సన్ పదవిని దక్కించుకునేందుకు తమ ప్రయత్నాల్లో స్పీడ్ పెంచారు. ముఖ్యంగా ప్రధాన పోటీదారులు ఎలాగైనా ఈ మార్కెట్ చైర్ పర్సన్ పదవిని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ముందుకు వెళ్తున్నారు. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవి ఎవరికి దక్కనుందనే అంశంపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతోంది.

– అక్షరదర్బార్, ఏనుమాముల

చైర్ పర్సన్ పదవి కోసం తెరపైకి పలువురు ఆశావహులు

ఏనుమాముల మార్కెట్

పీఠం ఎవరికో!

- నమిండ్ల మహేశ్వరి, పులి ప్రియాంక మధ్య ప్రధాన పోటీ
- మహేశ్వరికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆశీస్సులు?
- ప్రియాంకకు కాంగ్రెస్ లోని ఏపీకి చెందిన ఓ కీలక నేత సహకారం!
- అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు వేగవంతం
- ఉత్కంఠ రేపుతున్న ఏనుమాముల మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

05

అల్లు అర్జున్‌కు ఏమైంది ?

- కన్ను పోయిందా ? కాలు పోయిందా ?
- సినీ నటుడు అరెస్ట్ అయితే ఇంత రాద్ధాంతం ఎందుకు ?
- ఇకపై టికెట్ ధరల పెంపు, బెనిఫిట్‌షోలు ఉండవు
- తాము అధికారంలో ఉన్నంత కాలం వాళ్ల ఆటలు సాగవు
- సినిమా ఇండస్ట్రీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్

05

ముహూర్తం ఫిక్స్

- సంక్రాంతికి రైతు భరోసా..
- త్వరలోనే విధివిధానాలు ఖరారు
- రైతుల అకౌంట్లల్లో డబ్బులు జమ
- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కీలక ప్రకటన

04

శనివారం
21.12.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- సర్పంచ్ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ?
- త్వరలోనే ప్రభుత్వం నుంచి ప్రకటన !
- పార్టీ గుర్తుతో పోటీచేస్తే మెరుగైన ఫలితాలుంటాయని లెక్కలు
- స్థానిక ఎన్నికల్లో నిబంధనలు యధాతథం
- ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు పోటీకి అనర్హులే..
- ఐదేండ్లకు ఒకసారి మారనున్న రిజర్వేషన్లు
- రిజర్వేషన్ల మార్పుతో ఆశావహుల్లో ఆందోళన
- తాము పోటీ చేసే స్థానంపై వెంటాడుతున్న భయం

ఏది ముందు ?

పంచాయతీనా.. ప్రాదేశికమా ?

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: తెలంగాణలో త్వరలోనే మరో ఎన్నికల నగరా మోగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సర్కార్ సిద్ధమవుతోంది. అయితే.. ముందు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలా..? ప్రాదేశిక ఎన్నికలు నిర్వహించాలా ..? అన్న కోణంలో ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తే అనుకూలంగా ఉంటుందని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ గుర్తుతో నిర్వహించే ఎన్నికలు కాబట్టి మెరుగైన ఫలితాలు ఉంటాయనే అంచనాతో ఉన్నట్లు సమాచారం. ఈనేపథ్యంలో సర్కార్ నుంచి త్వరలోనే ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇద్దరు పిల్లల నిబంధనపైనా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను యధాతథంగా కొనసాగించాలని డిసైడ్ అయింది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను తెలంగాణ కేబినెట్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీరాజ్ శాఖను ఆదేశించింది. గత ఎన్నికల సమయంలోనూ ఈ నిబంధనను తొలగిస్తారని అంతా భావించారు. ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు ఎన్నికలకు రెడీ అయ్యారు. కానీ అప్పుడు కూడా నిబంధనను మార్చలేదు. మళ్లీ ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ చర్చ జరిగింది. మంత్రులు కూడా హామీ ఇవ్వడంతో.. నిబంధనను తొలగిస్తారని ఆశించినప్పటికీ ఇప్పుడు కూడా నిరాశే ఎదురైంది.

రిజర్వేషన్ల మార్పుతో డైలమా..

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు మారనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆశావహులు డైలమాలో పడిపోయారు. పదేళ్లపాటు రిజర్వేషన్లు అమల్లో ఉండేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మంత్రివర్గ ఆమోదం తెలిపింది. ఆ రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకారం రిజర్వేషన్లు అమలైన నేపథ్యంలో మరో మరోసారి అవే రిజర్వేషన్లు ఉండొచ్చని అంతా ఆశించారు. ఈమేరకు ఆశావాహులు పోటీ చేయదలచు కున్న స్థానాలపై దృష్టి సారించి పనులు చేస్తూ వచ్చారు. ఈక్రమంలోనే వచ్చే స్థానిక సంస్థల అన్నింటిలో రిజర్వేషన్లు మారుస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయడంతో వారిలో ఆందోళన నెలకొంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్‌తోపాటు మున్సిపాలిటీల వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పదవిలో సైతం రిజర్వేషన్లు మారనున్నాయి. దీంతో తాము పోటీ చేసే స్థానం ఎక్కడ రిజర్వేషన్ అవుతుందో అన్న భయం ప్రస్తుతం ఆశావహులను వెంటాడుతోంది. రిజర్వేషన్లు ప్రక్రియ ప్రకటించిన అనంతరం ప్రయత్నాలు చేయాలనే ఆలోచనతో అడుగులు ముందుకు వేస్తున్నారు.

అట్లయితేనే మంచి ఫలితాలు..

మరోపక్క రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలకంటే ముందే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రాథమికంగా కసరత్తు కూడా పూర్తిచేసినట్లు సమాచారం. ఏ ఎన్నికలకు ముందుగా వెళ్తే తమకు ప్రయోజనం కలుగుతుందనే లెక్కలు వేసుకొని అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ సర్పంచ్ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించినట్లు అధికారులు చెపుతున్నారు. ఆ దిశగానే ప్రస్తుతం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. సాధారణంగా పార్టీల గుర్తుల ఆదారంగానే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తారు. పార్టీ గుర్తుల మీద జరిగిన అన్ని స్థానిక ఎన్నికల్లోనూ అధికార పార్టీకే అత్యధిక స్థానాలు దక్కినట్లు రికార్డులున్నాయి. దీంతో సర్పంచ్ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత అనుకూల వాతావరణంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తే అనుకూలంగా ఉంటుందని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

సింగరేణి ఆవిర్భావ ఏర్పాట్లు పరిశీలన

అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాట్లను పరిశీలించిన జీఎం

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాల పల్లి ఏరియాలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో సింగరేణి ఆవిర్భావ ఏర్పాట్లను జీఎం రాజేశ్వర్ రెడ్డి శనివారం పరిశీలించారు. వేడుకలను వీక్షించేందుకు వచ్చే ఉద్యోగులు వారి కుటుంబీకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిఎం ఆదేశించారు. జిఎం వెంట ఎస్ ఓ టు జీఎం కవీంద్ర, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ రెడ్డి,డీజీఎం (సివిల్) రవికుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతీ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీ, డి వై ఎస్ ఈ ఎబాలరాజు ఉన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న సింగరేణి జీఎం

ఆరోగ్య ఉపకేంద్రాల్లో తనిఖీలు..

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట పీహెచ్ సీ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రాలను హన్మకొండ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఏ.అప్పయ్య శనివారం తనిఖీ చేశారు. మండలంలోని కొప్పుల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా పిల్లలకు టీకాలు వేస్తున్న విధానాన్ని, వ్యాక్సిన్ లను భద్రపరుస్తున్న కోల్డ్ చైన్ ను పరిశీలించారు. కాట్రపల్లి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లకు విడుదల చేసిన జన ఆరోగ్య సమితి అభివృద్ధి నిధుల నుండి ప్రభుత్వ భవనాలలో వ్యాక్సిన్ లను భద్రపరచడానికి రిఫ్రిజిలేటర్లను కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ శేశి కుమార్, హెల్త్ సుపర్ వైసర్ సీతారాం పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ

సీఎండీకి అవార్డు అందజేస్తున్న ఎస్ డీఎం

సింగరేణికి ఎనర్షియా అవార్డు ప్రదానం..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి సంస్థకు జాతీయస్థాయిలో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్, సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డును శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో బహూకరించారు. ఎనర్షియా 17వ పర్యావరణ మైనింగ్, సాంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టైనబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్మన్ ఘన్ శ్యామ్ ప్రసాద్ నుండి సింగరేణి సంస్థ సీఎండీ తరఫున డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి.ఎం సుభాని స్వీకరించారు. శనివారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జీఎం (కోఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని ఈ అవార్డును సింగరేణి సీఎండి ఎన్.బలరామ్ కు అందజేశారు.

వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ప్రాధాన్యత రంగాలకు అధిక రుణాలు అందించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రాధాన్యత రంగాలకు అధిక రుణాలు అందించాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో డిఎల్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధికంగా పంట రుణాలను ఇవ్వాలన్నారు. లబ్ది దారులకు జాప్యం లేకుండా రుణాలు అందివ్వాలని సూచించారు. రుణ లక్ష్యసాధనకు సమన్వయం అవసరమని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణ లక్ష్యం రూ. 1344.57 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ. 447.33 కోట్లు రుణ లక్ష్యం సాధించామన్నారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

పంపిణీ చేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యే చల్లా

మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని ఆర్.ఆర్.గార్డెన్స్ లో శనివారం పరకాల, దామెర మండలాలలో శిక్షణ పొందిన మహిళలకు పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం లోని మహిళలందరికీ కుట్టు మిషన్ లో శిక్షణ పొంది ఆత్మగౌరవంగా బతికేందుకు మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి ఒకరికి లబ్ధి చేకూరే విధంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పరకాల మాజీ ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, నడికూడ మండలం బిఆర్ఎస్ అధ్యక్షుడు దూరిశెట్టి చంద్రమౌళి, నడికూడ మాజీ వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి, పరకాల పట్టణ కౌన్సిలర్లు దామేర మొగిలి, శనగరపు రజిని నవీన్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఆముదాలపల్లి అశోక్ గౌడ్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్, యూత్ ప్రధాన కార్యదర్శి పల్లె బోయిన మహేష్, పిఏసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి, పరకాల, బిఆర్ఎస్ నాయకులు పోశాల అశోక్ గౌడ్, దామెర మండల బిఆర్ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న నల్లబెల్లం, పటిక

నల్లబెల్లం, పటిక పట్టివేత

అక్షర దర్బార్, నెక్కొండ: అక్రమంగా రవాణా చేస్తున్న నల్ల బెల్లం, పటికను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆద్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా బెల్లం రవాణా చేస్తున్న కొర్ర శ్రీను, కొర్ర మాలు, అంగోత్ లాలి, కొర్ర బద్రమ్మపై కేసు నమోదు చేసి రూ.లక్షా 62వేల విలువైన 1080 కిలోల నల్ల బెల్లం, రూ.20వేల విలువ గల 100 కిలోల పటిక, 2 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజ్, ఎస్.ఐ భాను ప్రకాశ్ ను సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

కుక్కల దాడిలో వ్యక్తికి గాయాలు

అక్షర దర్బార్,శాయంపేట: వీధి కుక్కల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన శాయంపేట మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శాయంపేట మండల కేంద్రానికి చెందిన ఉప్పునూతల దేవేందర్ శనివారం ఉదయం వాకింగ్ కు వెళ్లి వస్తున్న క్రమంలో కుక్క లు వెంబడించి దాడి చేశాయి. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడిన దే వేందర్ ను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. కాగా, మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని, అధికార యంత్రాంగం స్పందించి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హరీష్ రావు.. పద్ధతి మార్చుకో

నిండు సభలో దళిత స్పీకర్ పై దాడి చేయడం అమానుషం

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్

అక్షర దర్బార్, నెక్కొండ: పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవకతవకలను, అవినీతిని ప్రశ్నిస్తున్న నాయకులకు సమాధానం చెప్పలేక దళిత స్పీకర్ పై దాడి చేసిన అగ్గి పెట్టె హరీష్ రావు ఇకనుండి అయినా పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే ప్రజల చేతిలో భంగపాటు తప్పదని యూత్ కాంగ్రెస్ నెక్కొండ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ హెచ్చరించారు. శనివారం నెక్కొండ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ దళిత స్పీకర్ పై దాడి చేయడం మీ దొరల అహంకారానికి నిదర్శనమన్నారు. నిండు సభలో ఒక రౌడీలా స్పీకర్ పైకి దూసుకెళ్లి దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఆనాడు పెట్రోల్ పోసుకొని 1200 మంది ప్రాణాలను బలిగొన్న అగ్గిపెట్టె హరీష్ రావు మీ గూండాయిజాన్ని అసెంబ్లీలో చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తగదన్నారు. ప్రజా ప్రభుత్వంలో భూ బాగోతాలు మీ అవినీతి ఎక్కడ బయట పేడుతుందో అని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు స్పీకర్ పై దాడికి దిగిన మీరు వెంటనే స్పీకర్ గారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్య సమాజానికి ధ్యానమే సరైన మార్గం

బాలాజీ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

విద్యార్థులతో ధ్యానం చేస్తున్న ప్రిన్సిపాల్

అక్షర దర్బార్,నర్సంపేట: వ్యక్తిగత శ్రేయస్సుకు, మానసిక ఆరోగ్యానికి ధ్యానం ఎంతో ఉపకరిస్తుందనీ, ఆరోగ్యకరమైన సమాజానికి ధ్యానమే సరైన మార్గమని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం నర్సంపేట రూరల్ మండలం లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడారు. నేటి ఆధునిక సమాజంలో మానసిక ఒత్తిడికి గురై, మాదకద్రవ్యాల మత్తుకు, చెడు వ్యసనాలకు యువత బానిసలై జీవితాలని నిర్వీర్యం చేసుకుంటుందన్నారు, ఇలాంటి వ్యసనాల నుండి రక్షించుకోవడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఆధ్యాత్మిక భావనలను అలవర్చుకోవడానికి ధ్యానం ఎంతగానో తోడ్పడుతుందని విద్యార్థులకు సూచించారు. సమావేశంలో ఎం.డి. రియాజుద్దీన్, యోగ టీచర్ సరిత, భవాని చంద్, యాకూబ్ రెడ్డి, క్రాంతి కుమార్, ప్రదీప్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని ఎఫ్ జె ఫంక్షన్ హాల్ లో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ శాలని లింగం హాజరై సివిల్ క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెండ్యాల భద్రయ్య, ఏజీపీ లక్కం శంకర్, బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్ధన్, సీనియర్ న్యాయ వాదులు పున్నం రాజిరెడ్డి, విజయపాల్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, ఒంటరి రాజమౌళి, వి చంద్రమౌళి, కూకట్ల శ్రీనివాస్, మేకల శ్రవణ్ కుమార్, గంట నరేష్ రెడ్డి , పరకాల సిఐ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం

వికాస్ హైస్కూల్ కరెస్పాడెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్

అక్షర దర్బార్,తొర్రూరు : ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకమని వికాస్ హైస్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని వికాస్ హైస్కూల్లో ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు వేసే విధానంపై మాక్ ఓటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాముఖ్యత విద్యార్థి దశలోనే తెలుసుకోవాలని, విలువ తెలుసుకొని వినియోగించుకున్నప్పుడే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాథమిక హక్కు అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీరెడ్డి, విజయభాస్కర్, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, ఏవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్

అక్షర దర్బార్,మహాదేవపూర్: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని మహదేవపుర్ ఎస్సె పవన్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లి లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా విధించారు. డిసెంబర్ 31 వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని, తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పున్నం కానిస్టేబుల్లు కిషన్, చంద్రమోహన్,తిరుపతి, హోంగార్డులు పాల్గొన్నారు.

ఉషు కుంగ్ ఫూ పోటీల్లో రాష్ట్ర స్థాయికి విద్యార్థులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ 2024 పురస్కరించుకుని ఉషు జిల్లా స్థాయి పోటీలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి అమెచ్యూర్ ఉషు అసోసియేషన్ ఆఫ్ భూపాలపల్లి విద్యార్థులు శైలజ, మనోజ్ కుమార్, ప్రశాంత్, హర్షిత, జయ సాత్విక్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ రఘు , ఉషు జిల్లా అధ్యక్షులు జాలిగం రాజు , ఉషు జిల్లా జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్ , టీమ్ మేనేజర్ పరమేశ్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు చల్లూరి మధు సాంబమూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

అక్షరదర్బార్, హన్మకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లా, వరంగల్ నగర సమగ్రాభివృద్ధిపై హరిత హోటల్ లో ఫోరం ఫర్ బెటర్ వరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లా మేధావుల సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఫోరం అధ్యక్షులు పుల్లూరు సుధాకర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను ఉపాధి కల్పన కేంద్రంగా, ఆర్థిక చోదక శక్తిగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకతను సుధాకర్ వివరించారు. ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, మాజీ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముద్దసాని సహోదర్‌రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ సదానందం, మాజీ మేయర్ డాక్టర్ టీ రాజేశ్వరరావు, దాసరి కృష్ణారెడ్డి, ప్రొఫెసర్లు, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ముహూర్తం ఫిక్స్

- సంక్రాంతికి రైతు భరోసా..
- త్వరలోనే విధివిధానాలు ఖరారు
- రైతుల అకౌంట్లల్లో డబ్బులు జమ
- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కీలక ప్రకటన

అక్షరదర్బార్, హైదరాబాద్: రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఎకరాకు రూ.10 వేలు (రెండు విడతల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో) పంట పెట్టుబడి సాయం అమలు చేయగా.. కాంగ్రెస్ ఎకరాకు రూ. 15 వేలు (రెండు విడతల్లో) అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అధికారం లోకి వచ్చి ఏడాది దాటినా ఇప్పటి వరకు రైతుభరోసా పెట్టుబడి సాయం అందించలేదు. రైతుబంధు పథకం ద్వారా అనర్హులకు ఆర్థికసహాయం అందిందని.. ప్రభుత్వ నిధులు దుర్వినియోగమవుతుందన్న విమర్శల నేపథ్యంలో పథకం అమలులో మార్పులు చేయాలని కాంగ్రెస్ సర్కార్ భావించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని సైతం నియమించి.. ఉమ్మడి జిల్లాలవారీగా పథకం అమలుపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ నిర్వహించింది.

రైతుల అకౌంట్లల్లో డబ్బులు జమ..

ఈక్రమంలోనే రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో నేడు చర్చ పెట్టారు. ఈ అంశంపై మాట్లాడిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కీలక ప్రకటన చేశారు. రైతులకు గుడ్‌న్యూస్ చెప్పారు. రైతుభరోసా పథకం అమలుకు ముహుర్తం ఫిక్స్ చేశారు. సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. విధివిధానాలు ఖరారు చేసి రైతుల అకౌంట్లల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగులో లేని భూములకు సైతం రైతుబంధు నిధులు జమ చేసినట్టు చెప్పారు. తమ ప్రభుత్వంలో మాత్రం కేవలం సాగులో ఉన్న భూములకు మాత్రమే పంట పెట్టుబడి సాయం అందజే స్తామని మంత్రి చెప్పారు.

పోర్టల్ ను అప్ డేట్ చేస్తున్నాం..

'గతంలో ధరణి పోర్టల్‌లోని భూమి హక్కుల రికార్డుల ఆధారంగా రైతుబంధు ఇచ్చారు. భూమి ఉన్నవారు సాగు చేసినా.. చేయకపోయినా రైతుబంధుకు అర్హుల య్యారు. సీసీఎల్ఏ నుంచి అందిన భూవిస్తీర్ణంలో మార్పులు చేయడానికి అనుమతి లేదు. పట్టాదారుల బ్యాంకు ఖాతాలను సేకరించి రైతుబంధు పోర్టల్‌ను అప్‌డేట్ చేస్తున్నాం. 12 సీజన్లలో రూ.80,453.41 కోట్లు రైతు బంధు విడుదల చేశారు. 2023-24లో రూ.7625.14 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించింది.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

ఎస్బీఐ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం

అక్షర దర్బార్, పరకాల : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరకాల బ్రాంచ్ ఆధ్వర్యంలో నడికూడ గ్రామంలో శనివారం జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్బిఐ రీజినల్ మేనేజర్ షేక్ అబ్దుల్ రహీం హాజరై మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ఉత్పత్తిదారుల స్థాయి నుండి వ్యవసాయ పారిశ్రామికవే త్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రెన్యువల్ చేసుకుని ప్రభుత్వ వడ్డీ పొందాలని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ చేతన్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడి ఆదాయాన్ని సాధించాలని సూచించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు రైతులు, మహిళా సంఘాల సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో నడికూడ ఏపిఎం రమాదేవి, త్రివేణి, బ్యాంకు మేనేజర్ సతీష్ శౌరి, డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ నరేష్, ఉప్పలయ్య, క్యాషియర్ కనక స్వామి పాల్గొన్నారు.

రైతులను సన్మానిస్తున్న ఎస్బిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్

గణిత శాస్త్ర సూత్రాలే జీవన విధానం

జిల్లా పరిషత్ బాలికల ప్రధానోపాధ్యాయురాలు సరిత

అక్షర దర్బార్,మహాదేవపూర్ : గణిత శాస్త్ర సూత్రాలే జీవన విధానానికి మూలాధారమని మహా దేవపూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సరిత అన్నారు. శ్రీనివాస రామాను జన్ పుట్టినరోజు జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు గణిత శాస్త్ర ప్రదర్శన నిర్వహించారు విద్యార్థులు తయారుచే సిన వివిధ ఆర్టికల్స్ పజిల్స్ అన్ని కూడా సందర్శకు లను ఆకట్టుకున్నాయి. గణిత పదాలతో ఆటలు లెక్కలు సూత్రాలు రంగోలి మొదలగు విషయాలు సంక్షిప్తంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సరిత మాట్లాడుతూ గణిత శాస్త్రాన్ని కూడా సాంఘిక సామాజిక శాస్త్రంగా చూడాలని జీవితంలో ప్రతి ఒక్కరికి ఈ గణిత శాస్త్రం ప్రకారం ఉన్న సూత్రాల ద్వారానే జీవన విధానం కొనసాగుతుందని తెలియజే శారు. విద్యార్థులు గణిత శాస్త్రంలో మంచి ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. ఎంఈఓ ప్రకాష్ బాబు మాట్లాడుతూ శ్రీనివాసరావునుజన్ గారి యొక్క జీవన విధానం గురించి తెలియజేస్తూ మానవుని నిత్యజీవితంలో గణిత శాస్త్రం అనేది ప్రాముఖ్యత వహిస్తుందని తెలిపారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు సుధారాణి,సరితా దేవి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మడక మధు ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఒలి పాషా, శ్రీనివాస్, వీరేశం, వసుధ ప్రియ, సమ్మయ్య, రజిత, ప్రసన్న, ఫర్హానా, దీపిక, ఆంజనే యులు విద్యార్థినులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు అండగా బీజేపీ

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి

పరిశీలిస్తున్న లేగ రామ్మోహన్ రెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : పట్టణంలోని మెయిన్ రోడ్డు పక్కన గత 40ఏండ్లుగా డబ్బాలలో వ్యాపారాలు నిర్వ హిస్తున్న వారిని ఖాళీ చేయించేందుకు కొంతమంది వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని సంబంధిత డబ్బా వ్యాపారులకు బీజేపీ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం రోడ్డు వెడల్పులో సగం పైగా స్థలం కోల్పోయిన డబ్బాల వ్యాపార సముదాయాన్ని బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సుమారు 22 డబ్బాలు ఎవరైనా తొల గించాలని ప్రయత్నిస్తే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులు మానవత దృక్పథంతో స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమా న్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, బూత్ కమిటీ అధ్యక్షుడు నడిగడ్డ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సైకాలజీస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా బట్టి దేవేందర్

అక్షర దర్బార్,మహాదేవపూర్ : జయశం కర్ భూపాలపల్లి జిల్లా సైకాలజిస్ట్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షునిగా బట్టి దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సైకాలజిస్ట్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోత్కూరి రాజేందర్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షునిగా బట్టి దేవేందర్, ప్రధాన కార్యద ర్శిగా కార్తీక్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బట్టి తిరుపతి ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక స్థితిని మెరుగుపరచడానికి సైకాలజిస్టుల పాత్ర కీలకమని అలాగే రుగ్మతలు బాల్యవి వాల పట్ల అవగాహన కల్పించడానికి తరగతులు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సైకాలజిస్టేషన్ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు మురళీధర్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

రోడ్డుపై వంటా వార్పు

- కొనసాగుతున్న 'సమగ్ర శిక్షా' ఉద్యోగుల సమ్మె
- 12 రోజుకు చేరుకున్న నిరసన

రోడ్డుపై భోజనం చేస్తున్న సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ఉద్యోగాలను క్రమబద్దీకరించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు జిల్లా కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె శనివారం 12వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ (పీటీఐ) వెంకటేశ్వర్లు-అరుణ దంపతుల సహకారంతో రోడ్డుపై వంటవార్పు నిర్వహించి, రోడ్డుపైన భోజనాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నినాదాలు చేశారు. అనంతరం ఎస్ జి టి (ఎస్టీయూ) ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు ఎల్ గణపతి.బత్తుల సదనందం దీక్ష శిబిరంకు వచ్చి కాంట్రాక్ట్ ఉద్యోగులకు మద్దతు తెలిపి మాట్లాడారు. విద్యా వ్యవస్థలో 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యో గులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 2023లో వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళ నకు అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, నేటి సీఎం రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటించి, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శి ఎం.డీ చాంద్ పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, ఎస్ ఓ లావణ్య, శైలజ, మనోరమ, సంఘం సభ్యులు నిర్మల, హేమలత, నరేష్, .ఆసిఫ్, తిరుపతి, చంద్రకళ, కనక లక్ష్మి , శ్రీనివాస్, రమేష్, శ్రావణి పాల్గొన్నారు.

అల్లు అర్జున్ కు ఏమైంది ?

- కన్ను పోయిందా ? కాలు పోయిందా ?
- సినీ నటుడు అరెస్ట్ అయితే ఇంత రాద్ధాంతం ఎందుకు ?
- ఇకపై టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవు
- తాము అధికారంలో ఉన్నంత కాలం వాళ్ల ఆటలు సాగవు
- సినిమా ఇండస్ట్రీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్

అక్షరదర్బార్, హైదరాబాద్ : అల్లు అర్జున్‌కు కన్ను పోయిందా ? కాలు పోయిందా ? ఎందుకు అందరూ ఆయన దగ్గరకు వెళ్లి మరి పరామర్శించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఒక సినీ నటుడు అరెస్ట్ అయితే ఇంత రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా ఇండస్ట్రీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపై టికెట్ ధరల పెంపు, బెనిఫిట్‌షోలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. తాను సీఎంగా ఉన్నంత కాలం అనుమతి ఇవ్వబోనని తేల్చి చెప్పారు. సంధ్య థియేటర్ ఘటనపై ప్రకటన చేయాలని ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ శాసనసభలో కోరగా.. ఈ ఘటనపై మాట్లాడారు. తాము అధికారంలో ఉన్నంత కాలం సినిమా వాళ్ల ఆటలు సాగనివ్వనని వార్నింగ్ ఇచ్చారు. సినిమా వాళ్లు వ్యాపారాలు చేసుకోండన్న సీఎం.. మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకోమని తేల్చి చెప్పారు. చట్టం అందరికీ ఒక్కటే అనే విషయం గుర్తుంచుకోవాలని హితవు చెప్పారు. హీరో అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికంగా ప్రవర్తించాయని ప్రస్తావించారు. పలువురు నాయకులు చేసిన కామెంట్స్‌ను ఆయన అసెంబ్లీలో ఉటంకించారు. మంత్రిగా పని చేసిన ఒక వ్యక్తి అడ్డగోలుగా పోస్టులు పెట్టారన్నారు. సదరు హీరో భగవత్ స్వరూపుడు అన్నట్లుగా హంగామా చేశారని విమర్శించారు.

శ్రీతేజను పరామర్శించరా ?

అల్లు అర్జున్‌పై రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఫైర్ అయ్యారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ కారణమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. థియేటర్ వద్దకు హీరో, హీరోయన్లు రావద్దని చెప్పినప్పటికీ, లెక్క చేయకుండా వచ్చారని రేవంత్ రెడ్డి మండి పడ్డారు. హీరో రావటంతోనే తొక్కిసలాట జరగిందని.. ఆ తొక్కిసలాటలో మహిళ మృతి చెందిందని అన్నారు. ఆమె కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని చెప్పుకొచ్చారు. ఈ వ్యవహారం దర్యాప్తు దశలో ఉందని, తను మాట్లాడటం సరికాదని చెప్పారు. 20 రోజులుగా ఆసుపత్రి శ్రీతేజ చికిత్స పొందుతుంటే ఒక్క సినీ ప్రముఖుడు కూడా పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్‌కు కన్ను పోయిందా ? కాలు పోయిందా ? ఎందుకు అందరూ ఆయన దగ్గరకు వెళ్లి మరి పరామర్శించారని ప్రశ్నించారు.

అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. వారంరోజుల పాటు సభ జరుగగా.. 37.44 గంటల పాటు నడిచింది. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు పాస్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం నుంచే అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీగా చర్చలు జరిగాయి. కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన రోజున.. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రచ్చ రచ్చ చేశారు. ఇక అసెంబ్లీ సమావేశాల చివరి రోజున.. అల్లు అర్జున్ అరెస్ట్, పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అంశాలపై హాట్ డిస్కషన్ నడిచింది.

ఎనిమిది బిల్లులకు ఆమోదం..

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నాలుగు అంశాలపై లఘు చర్చ జరిగింది. అలాగే 8 బిల్లులకు అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది. భూభారతి 2024, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీస్ చట్ట సవరణ బిల్లు, స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

'ఏనుమాముల' పీఠం ఎవరికో!

చైర్ పర్సన్ పదవి కోసం తెరపైకి పలువురు ఆశావహులు

- నమిండ్ల మహేశ్వరి, పులి ప్రియాంక మధ్య ప్రధాన పోటీ
- మహేశ్వరికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆశీస్సులు?
- ప్రియాంకకు కాంగ్రెస్ లోని ఏపీకి చెందిన ఓ కీలక నేత సహకారం!
- అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు వేగవంతం
- ఉత్కంఠ రేపుతున్న ఏనుమాముల మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

అక్షరదర్బార్, ఏనుమాముల : ఆసియాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్లలో రెండవదైన వరంగల్ ఏనుమామల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం నియామకం అధికార పార్టీలో ఉత్కంఠ రేపుతోంది. తాజాగా ఈ మార్కెట్ పాలకవర్గం నియామకంపై కసరత్తు జరుగుతుండటంతో ఆశావాహులు చైర్ పర్సన్ పదవిని దక్కించుకునేందుకు తమ ప్రయత్నాల్లో స్పీడ్ పెంచారు. ముఖ్యంగా ప్రధాన పోటీదారులు ఎలాగైనా ఈ మార్కెట్ చైర్ పర్సన్ పదవిని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ముందుకు వెళ్తున్నారు. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవి ఎవరికి దక్కనుందనే అంశంపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇటీవలే వార్షికోత్సవాలను విజయవంతంగా నిర్వహించింది. సాధ్యమైనంత త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దిశగా అడుగులు వేస్తుంది. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పదవుల పోస్టుల నియామకం కూడా పూర్తి చేయాలనే ఆలోచనలో పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఏనుమామల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవిని ఆశిస్తున్న అధికార పార్టీలోని నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో పడ్డారు.

- తెరపైకి ఆశావాహులు

కొద్ది నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాలను నియమిస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకం దాదాపు పూర్తయింది. కీలకమైన ఏనుమామల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలిసింది. ఈ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవిని ప్రభుత్వం ఎస్సీ మహిళకు రిజర్వ్ చేసింది. దీంతో కాంగ్రెస్ పార్టీలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేతలు ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. ఈ మార్కెట్ వర్ధన్నపేట, పరకాల, స్టేషన్ గణపురం, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో విస్తరించి ఉంది. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు పలువురు ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవిని కోరుకుంటున్నట్లు తెలిసింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన నేతలు ఈ పదవి కోసం పోటీ పడుతున్నట్లు సమాచారం. దీంతో ఈ మార్కెట్ చైర్ పర్సన్ పదవి కోసం రోజుకో కొత్త పేరు తెరపైకి వస్తున్నట్లు తెలిసింది. ఇటీవల వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ అజీజ్ ఖాన్ హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకం కావడంతో అందరి దృష్టి ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై పడింది. ఈ క్రమంలో ఏనుమాముల మార్కెట్ పరిధిలోని ఎమ్మెల్యేల మద్దతును పొందే పనిలో ఆశావహులు ఉన్నట్లు తెలిసింది.

- నువ్వా.. నేనా

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవి కోసం పోటీలో పలువురు ఆశావాహులు ఉన్నప్పటికీ ప్రధాన పోటీ ఇద్దరి మధ్య ఉన్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నమిండ్ల శ్రీనివాస్ సతీమణి మహేశ్వరి, పార్టీ నేత పులి అనిల్ కుమార్ సతీమణి ప్రియాంక మధ్య ప్రస్తుతం ప్రధాన పోటీ నెలకొన్నట్లు సమాచారం. నమిండ్ల శ్రీనివాస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట శాసనసభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించారు. అవకాశం రాకపోవడం వల్ల తనకు పార్టీ గుర్తింపు ఇస్తుందనే ధీమాతో నమిండ్ల శ్రీనివాస్ ఉన్నారు. ఈ నేపథ్యంలో గతంలో హసన్ పర్తి మండల పరిషత్ వైస్ ఎంపీపీగా పనిచేసిన తన సతీమణి మహేశ్వరిని ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా నియమించాలని శ్రీనివాస్ పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నట్లు తెలిసింది. పార్టీ కీలక నేతల మద్దతును పొందే పనిలో ఉన్న ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కూడా కలిసి ఆశీస్సులు పొందినట్లు పార్టీలో టాక్ నడుస్తుంది. హనుమకొండ భీమారం హనుమకొండ గోపాలపురంలో ఉంటున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో నేత పులి అనిల్ కుమార్ తన సతీమణి ప్రియాంకను ఈ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియమించాలని పార్టీలోని ముఖ్య నేతలను కోరుతున్నట్లు తెలిసింది. ఈయనకు కాంగ్రెస్ పార్టీలోని ఏపీకి చెందిన కీలక నేత ఒకరు సపోర్టు చేస్తున్నట్లు సమాచారం. అయితే స్థానిక ఎమ్మెల్యేల మద్దతు కీలకమైన దృష్ట్యా నువ్వా నేనా అనే రీతిలో పోటీ నెలకొన్న మహేశ్వరి, ప్రియాంకలో ఏనుమామల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవి ఎవరిని వరిస్తుంది అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.